UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee
9440016343

P. Babu Reddy
9490300650

ప్రచురణార్థం

తేది: 04.08.2020

# ఇ-ఎస్ఆర్ నమోదుకు సమయం పెంచాలి

**- యుటియఫ్**

కరోనా వైరస్ తీవ్రత, నెట్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల 2 లక్షల వరకు ఉన్న ఉపాధ్యాయులందరూ ఆగష్టు 25లోగా ఇ-ఎస్ఆర్ నమోదు చేయడానికి సమయం సరిపోదని డిసెంబర్ 2020 వరకు అవకాశం ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి ఆర్థిశాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

విద్యాశాఖలో ఉపాధ్యాయులు 2 లక్షల వరకు ఉన్నారు, ఇ-ఎస్ఆర్ నమోదులో తరచుగా పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నందు వలన ఇప్పటివరకు ఉపాధ్యాయుల ఎస్ఆర్ లు నమోదు నామమాత్రంగానే జరిగింది. ఆగష్టు 25వ తేదీలోగా ఇ-ఎస్ఆర్ నమోదు పూర్తి చేయాలని ఆర్థికశాఖ ఉత్తర్వులు ఇచ్చి ఉన్నది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ఆచరణలో సాధ్యంకాకపోవచ్చని వారు అన్నారు.

కరోనా వైరస్ రాష్ట్రమంతటా విజృంభిస్తోంది. పాఠశాలలు పాక్షికంగా నడుస్తున్నాయి. ఉపాధ్యాయుల ఎస్ఆర్లు డిడిఓల వద్ద ఉంటాయి. కరోనా తీవ్రత వల్ల పలు పట్టణాల్లో లాక్‌డౌన్ నిబంధనలు అమలులో ఉన్నాయి.

ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా ఎస్ఆర్ నమోదు చేయాలంటే నెట్ సెంటర్స్ మీద ఆధారపడాలి. నెట్ సెంటర్స్ దాదాపు అన్ని మూతబడి ఉన్నాయి. కొంతమంది స్వయంగా అప్‌లోడ్ చేసే ప్రయత్నం చేసినా సంబంధిత సర్వర్ తరచుగా డౌన్ అయిపోతుంది. అర్ధరాత్రి సమయంలో అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది.

కావున పై సమస్యలు పరిశీలించి క్రింది చర్యలు చేపట్టవలసిందిగా ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిని కోరారు.

1. ఉపాధ్యాయుల ఇ-ఎస్ఆర్ అప్‌డేషన్ బాధ్యతలు డిడిఓలకు ఇవ్వాలి.
2. సర్వర్ జిల్లాల వారీగా విభజించాలి.
3. ఇ-ఎస్ఆర్ నమోదు డిసెంబర్ వరకు సమయం ఇవ్వాలి.
4. తాజాగా apesr.apcfss.in వెబ్‌సైట్‌లో ఇచ్చిన సూచనల మేరకు ఎస్ఆర్ మొత్తం స్కాన్ చేసి అప్‌లోడ్ చేయు సందర్భంలో 5ఎంబికి మించి అప్‌లోడ్ కావడం లేదు. సీనియర్ ఉపాధ్యాయులకు ఎస్ఆర్ సుమారు 80 పేజీల వరకు ఉంటుంది. కావున ఇది సవరించి 5 ఎంబికి బదులు 5 జిబి వరకు అప్‌లోడ్ చేయుటకు అవకాశం ఇవ్వగలరు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి